# మనమూ - అతనూ - దేశం!

వీరభద్ర రావ్ పమ్మి

## అతను

అతను పొడగ్గా, పీలగా ఉన్నాడు. వయ ముప్పై – ముప్పైఐదు మధ్యన వుంటుం. ముడతలు పడ్డబట్టలు తొడుక్కున్నాడు. షర్ట్ చేసాడు. అతని కాళ్ళకి సాంబార్ షు ఉన్నాయి. అవి కొన్నాక పాలిష్ చెయ నట్టుగా దుమ్ము పట్టేసి వున్నాయి. కుడి షూకి మూలగా ఓ రంధ్రం వుంది దాంటో మే జోళు బైటికి కనబడుతోంది.

అతను గెడ్డం గీసుకుని వారమై ఉంటుం తలకి నూనె రాసుకుని రెండు వారాలై టుంది. తల ఎప్పుడు దువ్వుకున్నాడో చెప్ప కష్టం.

అతని కాలోజు కూడా తెల్లారకుండ మెలకువ వచ్చేసింది. కొత్త చోట్లో అత తోచడంలేదు. రోజూ ఉండే రొటీన్ అతని వేళలేదు. అంచేత ఏదో మిస్ అయినట్టు హోటల్ గదిలో అతను అట్టూ ఇటు తిర తున్నాడు. అతను టైం చూశాడు. గ్లా చిట్లిన వాచీలోంచి టైం చూడ్డానికి అత కొంత టైం పట్టింది. అతను తన పాత సూ కేస్‌లోంచి కాయితాలు తీసి కాస్సేపు చద కున్నాడు. మళ్ళీ టైం చూశాడు.

ఉదయం ఆరున్నర....

హోటల్ రూంలోంచి బైటపడ్డాడు. న్యూ స్టాండ్ కెళ్ళిపేపర్ కొన్నాడు. అక్కడే టడి తిరగేశాడు. ఒకే ఒక్క చార్మినార్ రెట్ కొనుక్కున్నాడు, కింద పడున్న యితం పరి - కిరసనాయిల్ బుడ్డి నుంచి రెట్ అంటించుకున్నాడు గట్టిగా దమ్ములులాగాడు. అతనికి ఘాటుగా అని చింది. చార్మినార్ సంగతతనికి తెలీదేమో.

సిగరెట్ పడేశాడు. ఏదైనా హోటల్ టీ తాగాలనుకున్నాడు. ఇంకా టీ త లేదన్న విషయం జ్ఞాపకం వచ్చి అతనికి నవ చ్చింది. ఓ ఫర్లాంగు దూరం నడిచి ఓ బస్టాం దగ్గర నిలబడ్డాడు.

టీ తాగలన్న విషయం మర్చిపోయా. ఏం చెయ్యాలా అని ఆలోచిస్తున్నాడు. వా కేసి చూసుకున్నాడు.

పడుం పావైంది....

పదకొండు గంటల్దాకా ఏం చేయా అని ఆలోచిస్తున్నాడు. ఇంత పెద్ద సిటీలో ఉండే వాళ్ళందరికీ ఎలా తోస్తుందో తని కర్థం కాలేదు. ఇక్కడ జనం బస్సులు తున్నారు. అంత రద్దీగా వున్న ఆ ప్రదేశంలో అతను ఒంటరిగా ఫీలవుతున్నాడు.

ఆ సిటీని ఎంత తొందరగా వదిలేస్తే నా అనుకుంటున్నాడతను. అతనికి మళ్లీ టీ గ లేదన్న విషయం జ్ఞాపకంవచ్చింది. కుడి పు నున్న రోడ్ మీదుగా వెళ్లి ఓ హోటల్ ముందు ఆగాడు. లోపలికి వెళ్ళబోతూ పేట షాపులో వేళ్ళాడుతున్న ఓ మేగజైన్ చూశా. అది కొనాలనుకుని జేబులు తడుముకున్నా.

ఉన్న కాసిని పేపర్‌కి, సిగరెట్‌కి ఖర్చు పెట్టేశానన్న విషయం గుర్తు కొచ్చింది హోటల్ రూం కెళ్ళి డబ్బులు తెచ్చుకోవాలని పించ లేదతనికి.

మేగజైన్ కొనడం, టీ తాగడం విర మించుకున్నాడు. అదే రోడ్ మీదుగా ఇంకా స్త దూరం నడిచాడు.

అక్కడ సెంటర్లో నుంచున్నాడు. అక్కడ జనం ఎక్కువ లేరు.

అతనికి తోచడం లేదు.

ఆలోచించి ఓ నిర్ణయాని కొచ్చి తృప్తి పడ్డాడు. తన నిర్ణయం ప్రకారం అక్కడే నుంచున్నాడు.

## ఆమె

ఆమె కుర్చీలోంచిలేచి టైం చూసుకుంది. టేబుల్ లైటు ఆఫ్ చేసింది. ఆమె కళ్ళు మండుతున్నాయ్.... తెల్లవార్లు కూర్చుని రాసిన కాయితాలన్నీ కలిపి దొంతిపెట్టింది. ఆ కాయితాల్ని పట్టుకున్నపుడు, వాటికేసి చూసినపుడు ఆమె ముఖం మెరిసింది.

టూత్ బ్రష్ కోసం సూట్‌కేస్‌తో వెతుక్కుంది. కనబళ్ళేదు. చూపుడు వేలి మీద పేస్టు వేసుకుని బాత్రూం కెళ్ళింది.

అయిదు నిముషాల తర్వాత ముఖంతుడుచుకుని రేగిన జట్టుని చేత్తో సవరించుకుంది. ముడతలు పడ్డచీరని సవరించి కట్టుకుంది.

టేబుల్ మీది కాయితాలు తీసుకుని చదువుకుంటూ బైటి కెళ్ళిపోయింది.

ఆమెవెడుతూ రోడ్ పక్కన ఎలక్ట్రిక్ పోల్ దగ్గర ఆగింది. చేతిలో కాయితాలు మళ్ళీ చూసుకుంది. అందులో ఓ కాయితం కనబళ్ళేదు. మళ్ళీ వెనక్కి వెళ్ళింది. ఆ కాయితం టేబుల్ పక్కన దొరికింది.

అది తీసుకుని మళ్ళీ బైల్దేరింది.

టైం చూసుకుంది.

కంగారు లేనట్టు నడుస్తోంది.

ఆమెకు ముప్పైఏళ్ళుంటాయి. ఆమె ముఖం వాడినా, కళగా వుంది, కాని ఆమె ఆ వయసులో ఉండే సరదాలు, షోకులు లేని మనిషిలా వుంది. ఆమె కట్టుకున్నది సాదా నేతచీర. ముఖానికి కనీసం పౌడరైనా అద్దుకోలేదు. నుదుటమీద చిన్న బొట్టు దిద్దుకుంది.

ఆమె కళ్ళు ఆత్రంగా ఉన్నాయ్- ముఖం అలసటగా వుంది.

ఆమె విశ్రాంతిలేని మనిషిలా, ఎప్పుడూ ఏదో వ్యాపకం ఉండే మనిషిలా, ఎండల్లో శ్రమించే మనిషిలా వుంది.

ఆమెను చూసినవాళ్ళు ఆమె ఏ తాలూకాఫీసులోనో లేడీ అటెండర్ అనుకుంటారు. ఆమె అతను నిలబడ్డ సెంటర్‌కి చేరుకుంది. అతనామెను చూశాడు. కాని ఆమె అతన్నిచూళ్లేదు, అతను చిర్నవ్వు నవ్వుకోవడం ఆమె గమనించ లేదు. ఆ సెంటర్ దాటి రోడ్‌కి అటూ ఇటూ చూసుకుంటూ మధ్యమధ్యలో చేతిలోవున్న కాయితాలు చదువుతూ నడచుకుంటూ వెళ్ళిపోతోంది.

ఆమె వెనకాలే నడుస్తున్నాడతను.


అతను వాచీ చూసుకున్నాడు.

ఆమె వెడుతూ చటుక్కున ఆ బోర్డుచూసి ఆగింది. స్ప్రింగ్‌డోర్ తెరుచుకుని లోపలికెళ్ళింది. అతను గమనించాడు.

కొన్ని నిముషాల తర్వాత అతడిక్కడికి చేరుకున్నాడు- అతనూ బోర్డుకేసి చూశాడు.

టైప్ ఇనిస్టిట్యూట్ ....

అతను బైటే నిలబడ్డాడు. ఆమె అయిదు నిముషాల్లో బైటికి వచ్చేసింది. ఆమె చేతిలో కాయితాల్లేవు. అతనికేసి చూసింది. ఆమె మళ్ళీ నడవడం మొదలెట్టింది. వెనకాలే






అతను ....

ఆమె మొదట ఎక్కణ్ణించి బైల్దేరిందో అక్కడకు చేరుకుంది. గేటు తీసుకొని లోపలి కెళ్ళింది. అతనక్కడి బోర్డు చూశాడు.

వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ ....

అతను బైటే నిలబడి చేతిలో పేపరుతిరగేస్తోంటే, ఆమె బైటికొచ్చి అతన్ని చూసింది.

ఆమె చేతిలో మనీపర్స ....

ఆమె ముందు — అతను వెనకాల.

ఆమె లైఫ్ ఇన్‌స్టిట్యూట్‌లోకెళ్ళి డబ్బులిచ్చి కాయితాలు తీసుకుంది. బైటికొచ్చేసరికి అతనక్కడేనుంచున్నాడు. వెడుతూ, రెండుమూడు సార్లు వెనక్కి తిరిగి తనని ఫాలో అవుతున్న అతన్ని చూసింది. మొదట్లో అతను వెయిట్ చేసిన సెంటర్ దగ్గర ఆగింది. అక్కడ అంతగా జనం లేరు.

ఆమె కాస్త దూరంగా అతనూ ఆగాడు.

ఆమె కర్థమైంది.

"ఇందాకట్నుంచి నావెనకాలేవస్తున్నావ్ బుద్ధి లేదా ?"

ఆమె చక్కటి ఇంగ్లీషులో అడిగింది.

అతనాశ్చర్య పోయాడు.

"నాకు చెడ్డ ఉద్దేశ్యం ఏమీలేదు. నాకు పనిలేదు. తోచడం లేదు"

అతనూ మంచి ఇంగ్లీషులోనే సమాధానమిచ్చాడు.

ఈసారి ఆమె ఆశ్చర్యపోయింది.

"నా వెనకాలే తిరిగితే తోస్తుందా ?" వచ్చేనవ్వును ఆపుకుంటు అందామె....

"పొద్దాట్నుంచీ రొటీన్ వర్క్ లేక బోర్‌గా వుంది. ఈ సెంటర్లో నిలబడ్డాను. మొట్టమొదట ఇటుగా వచ్చి మనిషి వెనకాలే వెళ్ళాలనుకున్నాను. మీరు కనబడ్డారు."

అతని అమాయకత్వానికి ఆమె నవ్వింది.

అతనూ నవ్వాడు.

"సాయంత్రం దాకా ఇలా తిరుగుతూనే ఉంటారా ?"

"లేదు. పదకొండు గంటలకి గాంధీ మెమోరియల్ హాల్లో నాకు పనుంది. అప్పటిదాకా........"

"ఏమిటది?" ఆమె అడిగింది. చెప్పాడతను.

ఆమెకు ఆనందం ఆశ్చర్యం — రెండూ కలిగాయి.

ఇద్దరూ ఒకర్నొకరు పరిచయం చేసుకున్నారు "నేను పొద్దుట్నుంచీ టీ తాగలేదు. డబ్బులు తెచ్చుకోడం మర్చిపోయాను. కాస్త టీ ఇప్పిస్తారా? " అనడిగాడు.

అతని అమాయకత్వానికి ఆమె మళ్ళీ నవ్వింది. "ష్యూర్.... నడవండి వెడదాం." అంది.

దగ్గర్లో వున్న ఇరానీ హోటల్ కెళ్ళి టీ తాగారు బైటికొచ్చాక ఆమె ఆతనికో సిగరెట్ కొనిచ్చింది.

సిగరెట్ తాగుతూ "పదింటి కల్లా మా రూంకి రండి. ఇద్దరం కల్సివెడదాం. జనతా లేడీస్ రూం నెంబరు పదమూడు. కాదు ముప్పై ఒకటి - సారీ! నాకొంచెం మరుపెక్కువ." అన్నాడు.

"సరే - రెడీగా వుండండి." అందామె.

ఇద్దరూ చెరో వైపుకి వెళ్ళబోతూ రోడ్ మీద వెడుతున్న కారుని చూశారు. కారులో వ్యక్తిని చూశారు.

ఇద్దరూ నవ్వుకున్నారు.

# మూడో మనిషి

కారులో వెడుతున్న అతను లావుగా, పుష్టిగా ఉన్నాడు. అతన్ని చూస్తే దేశంలో దరిద్రం వుందని ఎవరూ ఒప్పుకోరు, మనిషి వర్ణగా, నున్నగా ఉన్నాడు. అతని గెడ్డం ఇంపోర్టెడ్ షేవర్‌తో చేసినందువల్ల మరీ నున్నగా ఉంది. అతను కట్టుకున్న బట్టలు ఖద్దరువైనా ఖరీదైనవి. డ్రైక్లీనింగ్ చేయించినందు వల్ల అవి మరీ తెల్లగా, మల్లెపూవు సిగ్గు పడేటట్టుగా ఉన్నాయి. అతనిచేతుల్లోకాయితాలున్నాయి.

అతనెక్కిన విదేశీ కారు రహదారి పడవంతుంది. దాని వెనకాల చాలా కార్లు, జీపులు ఉన్నాయి. వాటిలో వంది మాగధులు, సేవకులు ఉన్నారు. ఒక జీప్ నిండా సాయుధ పోలీసులున్నారు.

ఏమైనా అతను నిశ్చింతగా, హుందాగా పూర్వకాలపు చక్రవర్తిలా ఉన్నాడు. అతను నవ్వినపుడు గెడ్డంకింద గంగడోలు ఏర్పడుతుంది. అతని మెడమీదున్న పెద్దమోపు రాన్ని ఖద్దరు లాల్చీ కప్పేసింది. అతను నవ్వినపుడు పళ్ళన్నీ బైటపడి....కొంచెం భయంగా ఉంటుంది.

అతను ఆ రోజు పదకొండు గంటలకు గాంధీ మెమోరియల్ హాల్లో అంతర్జాతీయ బాలల దశాబ్దం సందర్భంగా ఏర్పాటు చేసిన ఓ సభను ఆవిష్కరించాలి. అపుడు ఇవ్వాల్సిన ఉపన్యాసాన్ని కారులో చదువుకుని, రిహార్సల్ చేసుకుంటున్నాడు. తనకి అర్థం కాని మాటలు రాసిన సెక్రటరీని తిట్టుకుంటున్నాడు.

పాత్రల పరిచయం :

అతను : అతని పేరు డాక్టర్ అవినాష్ ... అతను కెనడాలోని మెమోరియల్ యూనివర్సిటీలో చైల్డ్ హెల్త్‌లో ఎం. ఎస్. చేసాడు. ప్రస్తుతం కలకత్తా బైటవున్న మురికివాడల్లో పిల్లలకి వైద్యం చేస్తున్నాడు.

ఆమె : ఆమె పేరు మిస్ శర్మిష్ఠ. ఆమె ఢిల్లీ యూనివర్సిటిలో సోషియాలజీలో పి. హెచ్‌డి చేసింది. గత ఐదు సంవత్సరాలుగా బస్తర్ అడవుల్లో నివసించే గిరిజన పిల్లల అభివృద్ధి కోసం పనిచేస్తున్న ఓ అంతర్జాతీయ సంస్థలో ప్రాజెక్టర్ ఆఫీసర్ ....

మూడో మనిషి : ఇంతనికి పేరులేదు, రామనాథమో, వెంకటరెడ్డో, పటేల్, ముఖర్జియో, శుక్లాయో, మిశ్రాయో.... ఎవరైనా పెద్దతేడాలేదు. ఎందుకంటే ఖద్దరు మనిషి ....

అతను ఐదో క్లాసు పాసయ్యాడో లేదో ఎవరికీ తెలియదు. పాసయ్యానని అతనంటాడు.

అతని వృత్తి ఏమిటో ఆ బట్టలే చెప్తాయి. అతని గురించి ఎక్కువ వివరాలుతెల్సుకోవడం, సేకరించడం కష్టం...

ఎందు కంటే.... మన దేశం నిండా వాళ్ళే మరి!!